# నీటి సరఫరాలో నిర్లక్ష్యానికి తావులేదు.. ప్రజలకు సకాలంలో నీరు అందించాలి

**వాటర్ మెన్‌లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 20**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని వార్డుల వారీగా నీటి సరఫరా, ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణ, ట్రాక్టర్ల లకు జి పి ఎస్ ట్రాకింగ్ లపై వాటర్‌మెన్ లతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా నీరు నింపే ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద నిర్వహించ వలసిన విధులు, నీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సకాలంలో నీరు అందించే విధానంపై ఎమ్మెల్యే సమీక్షించారు. నీటి సరఫరా చేసే ట్రాక్టర్ల జి పి ఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టి, ప్రతి వార్డుకు సమర్థవంతంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు, వాటర్‌మెన్‌లు సమన్వయంతో పనిచేసి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటుగా వాటర్ బోర్డు కమిటీ సభ్యులు లొక్కు రమేష్, బూనబోయిన చంద్ర శేఖర్, మండ్ల శ్రీను , గిద్దలూరు మద్దిలేటి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# పేదల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**తూర్పు నాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎం ఆర్ ఎఫ్) చెక్కులు మరియు ఎల్ఓసీ (ఎల్ఒసి)ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయపత్రాలను స్వయంగా అందించి, వారి ఆరోగ్య స్థితిగతులను, క్షేమ సమాచారాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలకు భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ నిరుపేద కుటుంబం కూడా వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేస్తోందని కొనియాడారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చేరిన బాధితులకు తక్షణ అత్యవసర చికిత్సల కోసం ఎల్ఓసీలు జారీ చేస్తూ, శస్త్రచికిత్సల అనంతరం ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో నిధులు అందజేస్తూ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటోందని ఆయన చెప్పారు. ప్రజారోగ్య రంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక 'సంజీవని' ప్రాజెక్ట్ గురించి మంత్రి ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి ఆభా డిజిటల్ హెల్త్ ఐడీలను కేటాయించి, వారి సమగ్ర వైద్య సమాచారాన్ని భద్రపరచడం ద్వారా ముందస్తు రోగ నిర్ధారణ ), నివారణ, నాణ్యమైన చికిత్స సేవలను అందిస్తున్నామని తెలిపారు. సంజీవని వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ఇంటి వద్దకే ఉచిత ల్యాబ్ పరీక్షలు, ఇ-ఔషధి ద్వారా నాణ్యమైన మందుల పంపిణీ, స్పెషలిస్ట్ వైద్యుల టెలి-కన్సల్టేషన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, ఉచితంగా మందుల సరఫరా, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ పథకం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచిత శస్త్రచికిత్సలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ విడత సీఎంఆర్ఎఫ్ సాయంలో భాగంగా కొండపి నియోజకవర్గానికి గత సెప్టెంబర్ 17వ తేదీన రూ. 1,90,03,488 (కోటి తొంబై లక్షల మూడు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు) మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు. దీనిద్వారా మొత్తం 359 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని, అందులో అత్యవసర వైద్యం కోసం 21 మందికి ఎల్ఓసీలు, అలాగే 338 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.?అంతే కాకుండా, కొండపి నియోజకవర్గ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు రికార్డు స్థాయిలో మొత్తం 2,560 మంది నిరుపేద బాధితులకు రూ. 19,98,25,003 (పంతొమ్మిది కోట్ల తొంబై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల మూడు రూపాయలు) విలువైన ఉచిత వైద్య సహాయాన్ని అందించామని మంత్రి వివరాలు వెల్లడించారు. ఇందులో 324 మందికి ఎల్ఓసీల ద్వారా ఆసుపత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో తక్షణ చికిత్స అందించగా, 2,236 మందికి చెక్కుల రూపంలో ఆర్థిక సాయం అందించామని తెలియజేశారు. ?రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పి4' (పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్టనర్‌షిప్) నమూనాను అమల్లోకి తీసుకొచ్చారని మంత్రి బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ప్రజల శ్రేయస్సు కోసం చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా నిర్వీర్యమై, అభివృద్ధిలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నేడు అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సీఎం చంద్రబాబు నాయుడు వేగంగా పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ , మండల అధికారులతో పాటు పెద్ద ఎత్తున లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్వార్టర్ పై రూ.20 అదనపు వసూళ్లు..!

**మామూళ్ల మత్తులో అధికారులు..?**

**యథేచ్ఛగా సాగుతున్న వసూళ్లపై వినియోగదారుల ఆగ్రహం**



**పుల్లల చెరువు, పెన్ పవర్, సెప్టెంబర్ 20**

పుల్లల చెరువు మండలంలో మద్యం విక్రయాలపై వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులు చర్చనీయాంశంగా మారుతున్నాయి.మండలంలోని కొన్ని మద్యం దుకాణాల్లో క్వార్టర్ బాటిల్ నిర్ణీత ధరకు అదనంగా రూ.20 వసూలు చేస్తున్నారంటూ పలువురు మద్యం వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే మద్యం ధరలు భారంగా ఉన్నాయని, దీనికి తోడు ప్రతి బాటిల్‌పై అదనంగా డబ్బులు వసూలు చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**అడిగితే దురుసు సమాధానాలా..?**

క్వార్టర్ పై అదనంగా రూ.20 ఎందుకు వసూలు చేస్తున్నారని దుకాణ సిబ్బందిని ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా దురుసుగా మాట్లాడుతున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు.మీ దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో అదనపు వసూళ్లను ప్రశ్నించే వినియోగదారులు అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి మద్యం దుకాణంలో ఆయా బ్రాండ్లకు సంబంధించిన ధరలను వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. అయితే కొన్ని దుకాణాల్లో ధరల విషయంలో వినియోగదారులకు స్పష్టత లేకుండా పోతోందని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అసలు బాటిల్ ధర ఎంత? అదనంగా వసూలు చేస్తున్న రూ.20 ఎందుకు? ఆ మొత్తానికి రసీదు ఇస్తున్నారా? అనే ప్రశ్నలకు సంబంధిత దుకాణ సిబ్బంది స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వినియోగదారులు కోరుతున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ..?**

అదనపు వసూళ్లపై వినియోగదారుల నుంచి ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మద్యం దుకాణాల్లో వాస్తవంగా అదనపు వసూళ్లు జరుగుతున్నాయా? లేదా? అనే అంశంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిజానిజాలను తేల్చాలని వారు కోరుతున్నారు.తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ వాటి ఫలితాలు వినియోగదారులకు స్పష్టంగా తెలియడం లేదని పలువురు అంటున్నారు. అదనపు వసూళ్లపై వస్తున్న ఆరోపణలను అధికారులు సీరియస్‌గా తీసుకుని దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని, అక్రమంగా అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.మద్యం వినియోగదారుల నుంచి వస్తున్న రూ.20 అదనపు వసూళ్ల ఆరోపణలపై ఎక్సైజ్ అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# రోళ్ళపాడు తాగునీటి కష్టాలకు తెర

**పెన్‌పవర్ కథనానికి స్పందన**



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**వలేటివారిపాలెం, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

లింగపాలెం పంచాయతీ పరిధిలోని రోళ్ళపాడు గ్రామంలో వారం రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు తెరపడింది. బోరు మోటార్ కాలిపోవడంతో గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోయిందని "పెన్ పవర్" లో ఆదివారం వార్త ప్రచురితం కావడంతో అధికారులు వెంటనే స్పందించారు. పంచాయతీ అధికారులు కాలిపోయిన మోటార్ ను కొత్తది బిగించారు. గ్రామస్థులకు ఇబ్బంది కలగకుండా ట్యాంకర్ ద్వారా తాగునీటిని తరలించి సరఫరా చేశారు. దీంతో గ్రామంలో తాగునీటి కష్టాలు తీరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# ట్రాఫిక్.. టార్చర్..!

**జిల్లా అయ్యింది.. జనం పెరిగారు.. కానీ రోడ్లు పెరగలేదు**

**మార్కాపురంలో ట్రాఫిక్ కష్టాలు - 100 అడుగుల రోడ్లు, కాగితాలకే పరిమితం**

**ట్రాఫిక్ పోలీసుల కొరత, తప్పని తిప్పలు - 17 లక్షల సిగ్నల్స్, షోకేస్ కేనా**

**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ప్రకాశం జిల్లా నుండి విడిపోయి మార్కాపురం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుంది.కానీ ట్రాఫిక్ కష్టాలు కూడా పరుగులు పెడుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో టౌన్ లోని ప్రధాన రహదారుల్లో నడవాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం, అస్తవ్యస్త ప్రణాళికలతో మార్కాపురం ట్రాఫిక్ కు నరకంగా మారింది.





**వెలిగొండ నిర్వాసితులతో జనాభా పెరుగుదల..:** వెలిగొండ ప్రాజెక్టు ముంపు ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున మార్కాపురం పట్టణానికి తరలివచ్చారు. దీనికి తోడు జిల్లా కేంద్రం కావడంతో ప్రభుత్వ అధికారులు, ప్రైవేటు ఉద్యోగులు, వివిధ వ్యాపార సంస్థలు ఇక్కడికి క్యూ కట్టాయి. దీంతో గత రెండేళ్లలో పట్టణ జనాభా అనూహ్యంగా పెరిగింది. జనాభాకు తగ్గట్టుగా రోడ్లు, మౌలిక సదుపాయాలు మాత్రం పెరగకపోవడంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది.

**100 అడుగుల రోడ్డు హామీ.. ఎన్నికలతో బ్రేక్...**

నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను గుర్తించిన అధికారులు గతంలో పట్టణంలోని ప్రధాన రహదారులను 100 అడుగులకు విస్తరిస్తామని హడావిడి చేశారు. సర్వేలు, మార్కింగ్ లు కూడా చేశారు. అయితే మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటు బ్యాంకు దెబ్బతింటుందనే భయంతో అధికార పార్టీ నేతల ఒత్తిడితో ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో రోడ్డు విస్తరణ కాగితాలకే పరిమితమైంది.

**17 లక్షల సిగ్నల్స్.. వెలగని దీపాలు..!**

ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సుమారు 17 లక్షల రూపాయల వ్యయంతో కోర్టు సెంటర్, కంభం బస్టాండ్ సెంటర్లలో ఆధునిక ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. కానీ ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే ఆ సిగ్నల్స్ మూగబోయాయి. నేటికీ అవి కేవలం షో-పీస్ గా మారి, పని చేయకుండా ఉన్నాయి. లక్షలు ఖర్చు చేసి పెట్టిన సిగ్నల్స్ ను వినియోగంలోకి తీసుకురాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పోలీస్ సిబ్బంది కొరతతో తప్పని ఇబ్బందులు...**

పెరిగిన ట్రాఫిక్ ను నియంత్రించడానికి తగినంత ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం ఉన్న ఒకరిద్దరు సిబ్బందితో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడం అసాధ్యంగా మారింది. తక్షణమే ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని పెంచి, మూగబోయిన సిగ్నల్స్ ను పునరుద్ధరించి, రోడ్డు విస్తరణ పనులను తిరిగి ప్రారంభించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# 26 వారాలకే జననం

**–45 రోజుల ఐసీయూ చికిత్సతో శిశువుకు పునర్జన్మ! – డబ్బు కన్నా శిశువు ప్రాణమే మిన్న**

**–మానవీయ విలువలతో అధునాతన వైద్యం – శక్తి చిన్నపిల్లల ఆసుపత్రిలో అత్యంత క్లిష్టమైన కేసుకు విజయవంతమైన చికిత్స**

**–డాక్టర్ అశోక్ చౌదరి**







**కందుకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** తల్లి గర్భంలో పూర్తిగా 9 నెలలు ఉండాల్సిన శిశువు.. కేవలం 26 వారాలకే జన్మించాడు. చుట్టుముట్టిన అనేక అనారోగ్య సమస్యలు.. ప్రాణాలను కాపాడేందుకు సవాల్‌గా మారిన పరిస్థితులు.. అయినప్పటికీ వైద్య బృందం వెనుకడుగు వేయలేదు. 45 రోజుల పాటు ఐసీయూలో నిరంతర పర్యవేక్షణతో అధునాతన వైద్య సేవలు అందించి, శిశువును సంపూర్ణ ఆరోగ్యంతో తల్లిదండ్రులకు అప్పగించినట్లు ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ చౌదరి తెలిపారు.ఆదివారం శక్తి చిన్నపిల్లల ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. నీలిమ అనే మహిళకు 26 వారాలకే జన్మించిన మగ శిశువును అత్యవసర వైద్యం కోసం తమ ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. శిశువుకు ఎదురైన క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను అధిగమించేలా 45 రోజుల పాటు ఐసీయూలో ఉంచి, నిరంతర వైద్య పర్యవేక్షణతో, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా చికిత్స అందించామని పేర్కొన్నారు.

**డబ్బు కాదు.. మానవీయతే మా లక్ష్యం....**

తమ వైద్య వృత్తిలో ఈ ఘటన ఒక సవాల్‌తో కూడిన అనుభవమని డాక్టర్ అశోక్ చౌదరి అన్నారు. చిన్నారులకు మెట్రోపాలిటన్ నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అధునాతన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శక్తి చిన్నపిల్లల ఆసుపత్రిని స్థాపించినట్లు తెలిపారు. డబ్బు సంపాదన కంటే మానవీయ విలువలతో కూడిన సంపూర్ణ వైద్యం అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.చిన్నపిల్లల వైద్యరంగంలో వస్తున్న నూతన విధానాలను అనుసరిస్తూ, శిశువుకు అవసరమైన క్లిష్టమైన వైద్య సేవలను అందించామని తెలిపారు. చికిత్సలో సహకరించిన శిశువు తల్లిదండ్రులకు, ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

**తక్కువ వ్యయంతో అత్యుత్తమ వైద్యం.. తల్లిదండ్రుల కృతజ్ఞతలు....**

శిశువు తల్లిదండ్రులు మాట్లాడుతూ, డాక్టర్ అశోక్ చౌదరి మానవీయ దృక్పథంతో తక్కువ వ్యయంతో తమ బిడ్డకు అత్యుత్తమ వైద్య సేవలు అందించారని కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ ఆరోగ్యంగా కోలుకోవడంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది అందించిన సేవలను ప్రశంసించారు.కార్యక్రమంలో ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ సునీల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ బోనాల మహోత్సవం

**ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**

గిద్దలూరు మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలేరమ్మ తల్లి బోనాల మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకునని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గ్రామ ప్రజలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లులో బియ్యం బస్తాల పంపిణీ



**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన బాలల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బి వి సాగర్ పేర్కొన్నారు. ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీ లోని బొమ్మరిల్లు ఆశ్రమంలోని బాలలకు కరవది వినాయకరావు సతీమణి కీర్తి ప్రియ జన్మదినం పురస్కరించుకుని బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. కరవది వినాయకరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారి విద్య ఆరోగ్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి మరి పట్ల వివక్షత విడండీ వారిని కూడా మన కుటుంబ సభ్యులుగా భావించి వారి అభివృద్ధికి నిరంతరం మనం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లు నిర్వాహకులు రాజ్యలక్ష్మి ఎస్.కె ఖాసిం, న్యాయవాది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఆర్మీ ఆస్పత్రికి శాశ్వత భవనం కావాలి

**మాజీ సైనికుల డిమాండ్**

**గిద్దలూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 20**

గిద్దలూరు పట్టణంలో ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఇ.సి.హెచ్. ఎస్ కు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని గిద్దలూరు ప్రాంత మాజీ సైనిక సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. విజయవాడ సిద్దార్థ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ఆదివారంనాడు అఖిల భారత పూర్వ సైనిక్ సేవ పరిషత్ వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఇక్కడి మాజీ సైనిక సంఘ ప్రతినిధులు పలు సమస్యలను ప్రస్తావించారు. ఆర్మీ శాశ్వత క్యాంటీన్, సైనిక్ భవన్ లను గిద్దలూరులో ఏర్పాటు చేయాలని కోరారు. పరిషత్ అధ్యక్షులు కల్నల్ రాంబాబు త్వరలో గిద్దలూరు ప్రాంతంలో పర్యటించి సమస్యల పరిస్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్లెం వేణుగోపాల్, పి. శ్రీనివాసులు, జి.సి అంకన్న, ఎం. కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కార్యకర్తలు సమాజానికి అండగా నిలవాలి

**– కొండేపి నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార పంపిణీలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎంపికైన సిబ్బంది విధుల పట్ల అంకితభావం, నిబద్ధతతో పనిచేయాలని గౌరవ మంత్రివర్యులు పిలుపునిచ్చారు. ఆదివారం టంగుటూరు మండలం, తూర్పు నాయుడు పాలెం గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో కొండేపి నియోజకవర్గానికి సంబంధించి నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు మంత్రివర్యులు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కొండేపి నియోజకవర్గంలో పరిపాలనా సౌలభ్యం కోసం కొండేపి, టంగుటూరు అని రెండు సిడిపిఓ కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటి పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడించారు. కొండేపి సిడిపిఓ పరిధిలోని కొండేపి మండలానికి 3 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు, మర్రిపూడి మండలానికి 1 అంగన్వాడీ టీచర్, 3 హెల్పర్ పోస్టులు, పొన్నలూరు మండలానికి 2 హెల్పర్ పోస్టుల నియామక పత్రాలను అందజేశామన్నారు. అదేవిధంగా టంగుటూరు సిడిపిఓ పరిధిలోని టంగుటూరు మండలానికి 3 అంగన్వాడీ టీచర్లు, 13 మంది హెల్పర్లు, సింగరాయకొండ మండలానికి 1 అంగన్వాడీ టీచర్, 3 హెల్పర్లు, జరుగుమల్లి మండలానికి 2 అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగ నియామక పత్రాలను ఈ రోజు లబ్ధిదారులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నూతన ఉద్యోగులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... "అంగన్వాడీ ఉద్యోగం అనేది కేవలం ఒక జీవనోపాధి మాత్రమే కాదు, అదొక పవిత్రమైన సామాజిక బాధ్యత.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణులు, బాలింతలు, చిన్నారుల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కేంద్రాలకు వచ్చే ప్రతి బిడ్డను మీ సొంత బిడ్డలా చూసుకుంటూ పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని హితవు పలికారు. ?అంగన్వాడీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ... గతంలో కంటే భిన్నంగా మన ప్రభుత్వం అంగన్వాడీ సిబ్బందికి అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని అన్నారు. అంగన్వాడీల సేవలను గుర్తించి పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాం అని, రిటైర్ అయ్యే సమయంలో ఆర్థిక భద్రత కోసం ఇచ్చే ప్రయోజనాలను పెంచడంతో పాటు, నిరంతరం ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్హత ఉన్న హెల్పర్లకు టీచర్లుగా ప్రమోషన్లు పొందే అవకాశాన్ని కల్పించాం అని పేర్కొన్నారు. మీ పనులను మరింత సులభతరం చేసేందుకు స్మార్ట్ ఫోన్లను అందించడమే కాకుండా, వివిధ సంక్షేమ పథకాలను కూడా వర్తింపజేస్తున్నాం అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పాఠశాలల స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, నూతనంగా ఎంపికైన టీచర్లు, హెల్పర్లు విధుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఐసిడిఎస్ అధికారులు, నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇబ్బంది కలగకూడదు

**జిల్లా కలెక్టర్ ఎం, విజయ సునిత**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ప్రభుత్వ పథకాలు,సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు పారదర్శకంగా అందుతున్నాయో లేదో నేరుగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.యర్రగొండపాలెం,గురిజేపల్లి గ్రామాల్లో స్వర్ణ గ్రామ' కార్యాలయాలను సందర్శించి,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సంబంధించిన ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.?ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సెప్టెంబర్ 18తో పెన్షన్ దరఖాస్తుల గడువు ముగిసిన నేపథ్యంలో వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు,ఈ–కేవైసీ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్దేశిత సమయంలో పెన్షన్లు అందించేందుకు,డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.?ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు.?ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివనారాయన,తహసీల్దార్ ఎన్ జయలక్ష్మి,ఎంపీడీఓ బి శ్రీనివాసులు,గ్రామ కార్యదర్శులు,స్వర్ణ గ్రామ,వార్డు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## 25 న గ్రామీణ వైద్యుల మహాసభ

**– గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అధికారిక గుర్తింపుని ఇవ్వాలి**

**– జే ఏ సి రాష్ట్ర గౌరవ సలహాదారు ఎల్ ప్రసాద రావు**




**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఒంగోలు నగరంలోని త్రోగుంట వద్ద గల బృందావన్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి గ్రామీణ వైద్యుల మహాసభ నిర్వహించనున్నట్లు జేఏసీ రాష్ట్ర గౌరవ సలహాదారులు లంకదాసరి ప్రసాదరావు తెలిపారు. ఆదివారం స్థానిక ఎంసీఏ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు ఈ మహాసభకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా లంకదాసరి ప్రసాదరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నది గ్రామీణ వైద్యులేనని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి తమకు అధికారిక గుర్తింపు కావాలని అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, ఇటీవల ప్రభుత్వం తమతో చర్చలు జరిపినందున త్వరలోనే తమ సుదీర్ఘ కల నెరవేరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. జేఏసీ రాష్ట్ర నాయకులు యామర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ?కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో జరిగే ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టి.డి. జనార్దన్, ఏపీఆర్ జేఏసీ చైర్మన్ కే. జి గోవింద రెడ్డి 3 పెదరేషన్ల రాష్ట్ర జేఏసీ కన్వీనర్లు తో పాటు మంత్రులు,గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఏమ్మెల్యే దామచర్ల జనార్దన్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎం అండ్ హెచ్ ఓ టి వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. తెలుగునాడు గ్రామీణ వైద్యుల సంఘంతో పాటు జిల్లాలోని అన్ని ఆర్ఎంపి, పిఎంపి జేఏసీ సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి గ్రామీణ వైద్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ప్రెసిడెంట్ ఎం. కృష్ణారెడ్డి, జి. శ్యామ్, ఆర్.సి.హెచ్. సుబ్బయ్య, సిహెచ్. రాజేశ్వరరావు, డీ.వి. రెడ్డి, జి. శ్రీనివాసరావు, పి. వెంకట్రావు, కే. మోహన్ రావు, వెంకట చలపతిరావు, ఎస్.కె. నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో రైలు కింద పడి వ్యక్తి మృతి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 20**



గిద్దలూరు పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నంద్యాల రోడ్డులోని మోడంపల్లె కాలనీ ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై మోడంపల్లెకు చెందిన ఆగోలు రంగనాయకులు (40 ) రైలు కింద పడి మృతి చెందాడు. శనివారం రాత్రి గుంటూరు--తిరుపతి వైపు వెళ్తున్న రైలు కింద పడిన ఘటన చోటుచేసుకుంది . రైల్వే పట్టాలపై తల ఉంచడంతో రైలు ఢీకొని మృతదేహం తల, మొండెం విడిపోయాయి. మృతుడు మోడం పల్లె కు చెందిన వాడిగా గుర్తించారు. మినరల్ వాటర్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇష్టం ఉంటే ఉండండి.. లేకుంటే వెళ్లిపోండి..

# అనే హక్కు నీకు లేదు అన్నా

## – వైసిపి నాయకులు మా పార్టీలోకి వస్తే అక్కున చేర్చుకుంటాం – రాంబాబును భుజాల మీద మోయాల్సిన పనిలేదు

## – వైసిపి నాయకులు,కార్యకర్తలు, మా పార్టీలోకి వస్తే స్వాగతిస్తాం – అన్నా రాంబాబుకు ఎమ్మెల్యే కందుల స్ట్రాంగ్ కౌంటర్

**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పార్టీ క్యాడర్ ను ఉద్దేశించి శనివారం నిర్వహించిన పార్టీ విస్తృత సమావేశంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పార్టీలో ఇష్టముంటే ఉండండి.. లేకుంటే వెళ్లిపోండి అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీలో ఉండాలా వద్దా అని చెప్పే హక్కు రాంబాబుకు లేదని, మీరు మా పార్టీలోకి వస్తే స్వాగతిస్తాం.. అక్కున చేర్చుకుని మీ పనులు చేసి పెడతామని ఆదివారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో బహిరంగ ఆహ్వానం పలికారు. ఆయనను భుజాల మీద వేసుకుని తిరగాల్సిన పనిలేదని, మీరు వస్తే స్వాగతిస్తాం అంటూ కందుల కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే చేతగాని వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మార్కాపురం నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఏ ఒక్క వైసీపీ నాయకుడైనా ఈ ప్రాంతానికి ఏం




చేశారో చెప్పలేరని ఎద్దేవా చేశారు.

**రెండున్నరేళ్లలోనే జిల్లా, వెలిగొండ.. ఇది కూటమి ఘనత..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే మార్కాపురం ప్రాంతానికి ప్రత్యేక జిల్లా సాధించామని, దీనితో ప్రజల తలసరి ఆదాయం పెరిగి ప్రతి కుటుంబం బాగుపడుతుందని అన్నారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నల్లమల సాగర్ కి నీళ్ళ నింపుతున్నామని, దీనితో ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు మారబోతోందని అన్నారు. హార్టికల్చర్ హబ్ ద్వారా రైతుల కళ్ళల్లో వెలుగులు నింపుతామని, ఇంటి ఇంటికి పైప్ లైన్ స్కీమ్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని, త్వరలోనే మెడికల్ కాలేజీని పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

**వెలిగొండను చూసి వైసీపీ బెంబేలు.. స్థానిక ఎన్నికల్లో ఖతమే..!**

ఇప్పటికే వెలిగొండ ప్రాజెక్టు వద్ద రోజూ కొన్ని వేల మంది సందర్శకులు వస్తున్నారని, దీనిని చూసి వైసీపీ నాయకులు బెంబేలెత్తిపోయి లేనిపోని అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇంకా ఇటువంటి అబద్ధాలు ఆడితే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఇక ఈ ప్రాంతంలో వైసీపీ గెలిచే పరిస్థితి లేదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తాళ్లపల్లెకు తాగునీటి భరోసా

## నూతన బోర్ పాయింట్

## ప్రారంభోత్సవం ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు:పెన్ పవర్ సెప్టెంబర్ 20**

గిద్దలూరు మండలం తాళ్లపల్లె గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ నూతన బోర్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. నూతన బోర్ పాయింట్‌న ఎమ్మెల్యే శముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించి, తన చేతుల మీదుగా తాళ్లపల్లె గ్రామానికి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వనరులను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. నూతన బోర్ పాయింట్ ఏర్పాటు చేసి గ్రామానికి నీటిని అందుబాటులోకి తీసుకువచ్చిన మార్తాల సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండలం ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ కి ఘన సన్మానం



**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

విజయవాడ లో ఏపి యన్ జి జి ఓ అసోసియేషన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ లను ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి గార్లు ఘనంగా సన్మానించారు. ఇటీవల ప్రభుత్వం వద్ద నుండి మార్కాపురం పట్టణం లో పనిచేస్తున్న ఉద్యోగులకు 16% ఇంటి అద్దె అలవెన్స్ మంజూరు చేపించనందుకు, ఉద్యోగులకు బకాయి ఉన్న రెండు విడతల డి ఏ లను విడుదల చేపించి , పే రివిజన్ కమిషన్ ను నియామకం హామీ పొందినందుకు, ఉద్యోగులకు చేయాల్సిన సరెండర్ లీవ్ పేమెంట్ చేసేందుకు హామీ పొందినందుకు, పెన్షనర్లకు అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ మంజూరు సాధించినందుకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటీరియం రిలీఫ్ మంజూరు ఉత్తర్వులు పొందేలా చూడాలని, అలాగే ఐవి ఆర్ఎస్ కాల్స్ తో ఉద్యోగులు పడుచున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అందులో ఇబ్బందులు తొలగించే విధంగా చూడాలని, స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ అమలు అయ్యేలా త్వరలో ఉత్తర్వులు పొందాలని సూచించారు. వారి ప్రమోషన్ల చానెల్ లో ఉన్న సమస్యలు తొలగించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా కార్యదర్శి ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థానాలలో పోటీ చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపు

**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

భారత కమ్యూనిస్టు పార్టీకి బలమున్న ప్రతి చోట నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల బరిలోకి దిగాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం భవనంలో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ శాఖ ఉన్న ప్రతి ప్రాంతం నుండి జిల్లా పరిషత్ అభ్యర్థులుగా, సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా, మునిసిపల్ కౌన్సిలర్లుగా, నగరపాలక కార్పొరేటర్ గా పోటీ చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధానంగా స్థానికంగా ఉన్న సమస్యలే అజెండాగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులపై స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సిపిఐ కార్యకర్తలు అభ్యర్థులు పై ఒత్తిడి తేవాలని కోరారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్న కరువు పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకుపోయి, నివారణ చర్యలకు చేపట్టేలా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమస్యలలో ఉన్న ప్రజలకు సిపిఐ కార్యకర్తలు అండగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలోని కార్యకర్తలు ఎంత స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని కోరారు. శాఖ ఉన్న ప్రతి ప్రాంతం నుండి పార్టీ కార్యకర్తలు ఎన్నికల బరిలో నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రామకృష్ణ, దాసరి అంజయ్య, టీ ప్రభాకర్, కరుణానిధి, ఎం విజయ, ఎస్ రావమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మద్యం మత్తులో యువకుల వీరంగం!

## ఇరువురిపై రాళ్లతో దాడికి పాల్పడిన వైనం
## ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు
## ఓ రాజకీయ నేత కొడుకు పాత్ర ఉన్నట్లు సమాచారం
## విషయం బయటకు రాకుండా రాజీకి యత్నం
## పోలీసులను ఆశ్రయించిన బాధితులు
## ఏల్చూరులో గణేష్ నిమజ్జనం ఊరేగింపులో ఘటన



**సంతమాగులూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఓ ఇద్దరు యువకులు మద్యం, గంజాయి మత్తులో వీరంగ సృష్టించారు. వారితో పాటు మరికొందరి యువకుల ప్రోద్బలంతో పలువురిపై విచక్షణా రహితంగా రాళ్లతో దాడికి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి సంతమాగులూరు మండలం ఏల్చూరులో జరిగింది. అందిన సమాచారం మేరకు.. గణేష్ నిమజ్జనం ఊరేగింపులో ఏల్చూరుకు చెందిన పోలెబోయిన నారాయణ అతని స్నేహితుడు సాయి ఇద్దరు మద్యం మత్తులో బైకుపై రోడ్లపై చక్కర్లు కొడుతూ.. హల్ చల్ చేశారు. ఇదే సమయంలో బీసీ కాలనీకి చెందిన గణేష్ విగ్రహంతో నిమజ్జనానికి స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి చెరువు వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో నారాయణ, సాయి ఇద్దరు బహతమ బైకును గణేష్ ఉన్న వాహనం ముందు అడ్డుగా నిలిపి వాగ్వాదానికి దిగారు. వారిని బైకును తప్పించాలని కోరినా, భీష్మించడంతో గణేష్ ఉన్న వాహనాన్నే పక్కకు తిప్పుకొని చెరువు వైపు వెళ్లారు. దీంతో ఆగ్రహించిన నారాయణ, అతని స్నేహితుడు, నక్కా రామాంజనేయులు అనే వ్యక్తి సాయంతో చెరువు వద్దకు చేరుకొని గొడవకు దిగారు. ఇది చాలక గ్రామంలో ఉన్న మరికొందరు యువకులకు ఫోన్ చేసి, పిలిపించుకొని మరోసారి ఘర్షణకు ఒడిగట్టారు. ఇదే అదునుగా నారాయణ తన మద్ధతుదారులతో కలిసి తొగటి వెంకటేష్, సాంబశివరావు అనే అన్నదమ్ముల తలలపై విచక్షణా రహితంగా రాళ్లతో దాడి చేశాడు. క్షతగాత్రులు ఇద్దరు స్థానిక ఓ ఆర్ఎంపీ వైద్యులు వద్ద ప్రథమ చికిత్స చేయించుకున్నారు.

**ఫలించని రాజకీయ నేతల కుయుక్తులు...**

అధికార పార్టీకి చెందిన ఓ నేత బాధితులతో రాజీకి తెరచాటున రాజకీయ చేసిన ఫలించలేదు. శనివారం రాత్రి నుంచి దాడి చేసిన వారిని తప్పించేందుకు కుయుక్తులు పన్నారు. ఈ డ్రామా అంతా కూడా ఆదివారం సాయంత్రం వరకు గడిచింది. చివరకు సదరు రాజకీయ నేత వలన తమకు న్యాయం జరగదని తెలిపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. సంతమాగులూరు సర్కిల్ సీఐ పి. శేషగిరిరావును కలిసి తమ గోడును వెలబోసుకున్నారు. దీనిపై సీఐ స్పందించి మాట్లాడుతూ, బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారించి, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏపీసీసీ ఇన్‌చార్జ్‌ను కలిసిన ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త



**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన కర్ణాటక ఎమ్మెల్సీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పి.వి. మోహన్ ని ఆదివారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్‌లో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు,ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై పి.వి. మోహన్ తో చర్చించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పివి మోహన్ సూచించారు.

# నేడు కలెక్టరేట్‌లో మీకోసం

## – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## – జిల్లా కలెక్టర్ పి రాజా బాబు

**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజి ఆర్ఎస్)ను సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం




పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఐకమత్యమే మహా బలం

## చిట్టి పొట్టి కథలతో అలరించిన చిన్నారులు

**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చిన్మయ మిషన్ తోడ్పాటుతో ఆదివారం శ్రీగిరి దేవస్థానం గోశాల భవనంలో ఏర్పాటైన శ్రీ గిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులలో పాల్గొన్న విద్యార్థులు భగవద్గీత శ్లోకాలతోపాటు చిట్టిపొట్టి కథలను చెప్పి ఆకట్టుకున్నారు. ఐకమత్యమే మహా బలం అనే నీతిని తెలియ చెప్పే కథతో పాటు తల్లిదండ్రులను గౌరవించడం వల్ల సమస్త శుభాలను పొందగలుగుతామనే నీతిని ప్రబోధించే వినాయకుని గాథను కూడా వివరించి చెప్పారు. భగవద్గీత ప్రబోధకురాలు గౌరమ్మతో పాటు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే వారికి పార్టీ గుర్తింపు

**కడియపులంక టిడిపి కేడర్ తో ఎమ్మెల్యే గోరంట్ల సమావేశం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని, పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఆదివారం గోరంట్ల కార్యాలయం లో కడియపులంక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరుగుతాయని, గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నేతలు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించామ న్నారు . అనేకమందికి సొంత నిధులు అందిస్తు న్నానని, గ్రామంలో కోట్లాది రూపాయలతో పనులు పూర్తి చేశామన్నారు . కడియపులంక కార్యకర్తల వినతి మేరకు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్తి వెంకటగిరి, పాఠంశెట్టి రాంజీ, బొరుసు శేషగిరి, వారా రాము, నందివాడ గాంధీ, నందివాడ బోసు, పడమట వరప్రసాద్, కోమలి రామకృష్ణ, నూనె వెంకటేశ్వరరావు, ఐతిరెడ్డి అచ్చిరాజు, బండి నాగమణి, వడ్లమూరి రాజేష్, అరుగుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు ఆన్లైన్ నమోదు



**వైరామవరం/ గుర్తేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** వై రామవరం గుర్తేడు మండలాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అర్హులైన అందరికీ ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 1174 దరఖాస్తులు రాగా ఆన్లైన్లో 1174 నమోదు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో పరిశీలన పూర్తి చేసి అర్హులైన అందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కూచిపూడి గణేష్ కి పితృవియోగం



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 20:** టీడీపీ యువ నాయకులు కూచిపూడి గణేష్ తండ్రి కూచిపూడి సుబ్రహ్మణ్యం తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకుని టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. సుబ్రహ్మణ్యం మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ కూచిపూడి సుబ్రహ్మణ్యం మృతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు




**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ఒంగోలు నగరంలోని అన్నవరప్పాడు రెండవ లైనకు చెందిన పుట్ట రేవంత్ (10 సంవత్సరాలు) బాలుడు ఇంటి నుండి సైకిల్ కు బ్యాగు తగిలించుకొని వెళ్లినట్లు రేవంత్ తండ్రి వినాయకుడు స్థానిక 2వ టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఒంగోలు టూ టౌన్ సిఐ ఎల్. వీర నాయక్ తన సిబ్బందితో ఒంగోలు టౌన్ లో అలర్ట్ చేశారు. అన్ని వైపులా దర్యాప్తు చేపట్టారు. ఇంటి నుండి వెళ్ళిన రేవంత్ పొదిలి దగ్గరలోని అగ్రహారం వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రేవంత్ ను ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన మూడు గంటల్లోపే కనుగొని బాలుడి తల్లిదండ్రులకు అప్పగించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ వీరా నాయక్, హెడ్ కానిస్టేబుల్ శాంత కుమార్ హోంగార్డ్ మదన్ లను తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిఎంఏవై పథకం లో 229 ఇళ్ళు మంజూరు

**- త్వరలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 20**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( పిఎంఏవై) అర్బన్ పథకం కింద కొండపి నియోజకవర్గానికి మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు త్వరలో మంజూరు పత్రాలు అందజేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం కింద కొండపి నియోజకవర్గానికి మంజూరైన 229 ఇళ్ళ లబ్ధిదారులకు త్వరలో మంజూరు పత్రాలు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అనంతరం కొండపి నియోజకవర్గానికి మరో 140 ఇల్లు మంజూరు అవుతాయని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం కింద ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 లక్ష మొత్తం రూ. 2.50 లక్షలు సబ్సిడీ కింద అందజేస్తాయని తెలిపారు. ఇంటి నిర్మాణంలో భాగంగా వీజీబీరామ్ జీ పథకం కింద 90 పని దినాలకు వేతన రూపంలో రూ. 27 వేలు, స్వచ్ఛభారత్ నిధుల కింద మరో రూ. 12 వేలు లబ్ధిదారులకు అదనంగా వస్తాయని తెలిపారు. పేదలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



# ఉప్పలపాడులో శోభాయమానంగా వరసిద్ధి వినాయక మహోత్సవాలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఘనంగా అన్నసమారాధన**



**గండేపల్లి, పెన్ పవర్: సెప్టెంబర్, 20** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకుని వరసిద్ధి వినాయక మూడో వార్షికోత్సవ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వరసిద్ధి వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.
తమటం నాగేంద్ర--సీతామహాలక్ష్మి దంపతులు పీఠంపై కూర్చుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజల సహకారంతో అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకుర్తి సత్తిబాబు గురువు, సిరిదెల్ల అబ్బులు గురువు, అడపాల రామాంజనేయులు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, మేడిపోయిన శ్రీను, తోరాటి వెంకన్న, సత్తి సోమరాజు, గంటా ఉమామహేష్, కాపవరపు ప్రసాద్, కోరుకొండ రామాంజనేయులు, దూది బాల జగదీష్, అంకం రామాంజనేయులు, దొడ్డా కాటమరాజు, నల్లమిల్లి శ్రీనివాస్, అడపా సూర్య పవన్, దూది నాగశివతో పాటు వరసిద్ధి వినాయక యూత్ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రత్తిపాడు విద్యార్థులకు బంగారు పతకాలు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, సెప్టెంబర్,20:** యానాం రీజియన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రత్తిపాడు కరాటే స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచడమే కాకుండా బంగారు పతకాలు సాధించినట్లు కరాటే స్కూల్ మాస్టర్ పి బుజ్జి తెలిపారు. కాటా సీనియర్ విభాగంలో నిర్వహించిన ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 15 మంది విద్యార్థులు బంగారు పథకాలు, ఇద్దరు విద్యార్థులు సిల్వర్ పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు యానాం రీజియన్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు జి జయ రామారావు, కార్యదర్శి ఎం అరవింద వ్యాస్ తదితరులు పాల్గొని మెడల్స్ తో పాటు, ప్రశంసా పత్రాలను అందజేసినట్లు బుజ్జి ఈ సందర్భాగా తెలిపారు. విజేతలుగా బంగారు పథకాలు సాధించిన తమ స్కూల్ విద్యార్థులను స్కూల్ మాస్టర్ బుజ్జి ఈ సందర్భంగా అభినందించారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనాలు...





**అడ్డతీగల, పెన్ పవర్ ,సెప్టెంబర్ 20;** అడ్డతీగల, వై .రామవరం మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుండి వచ్చిన గణేష్ విగ్రహాల నిమజ్జనాలు ఆదివారం వెదురు నగరం సమీపంలో ఉన్న పెద్దేరు వాగు వద్ద ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు భాజా భజంత్రీలతో సుమారు పది అడుగుల గణేశుడు విగ్రహాలను ఆయా కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. దుశ్చర్తి ఎస్ఐ కే .పార్థసారథి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారి సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల వరకు ఈ నిమజ్జనా కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. భారీ సంఖ్యలో యువత, మహిళ భక్తులు పాల్గొని గణేశునికి భక్తిశ్రద్ధలతో నిమజ్జనా కార్యక్రమం నిర్వహించారు.

